# విజయసాధువు

శ్రీ సుదర్శన

ప్రభాతసమయం. ఉద్యానవనములలోని పుష్పాలు వికసించినయి. పక్షులు మధురసంగీతములో మత్తెక్కి యున్నవి. చెట్లకొమ్మలు సుగంధ కుసుమాలతో భారమై క్రిందికి వంగియున్నవి. సూర్యుడు ఆనందవర్షాన్ని కురిపిస్తున్నాడు.

ఆసమయమున ఒక సాధుమండలి నగరములోనికి ప్రవేశించింది. వీరికి ఈశ్వర భక్తి. స్వతంత్ర భక్తి. హరిభజనవల్ల మత్తెక్కి, ప్రపంచమును పరిత్యజించి యథేచ్ఛగా సంచరిస్తూయున్నారు.

"సుమర సుమర భగవానూ,

మూర్ఖ, నఖాలీ ఖోద యిస్ మన్ కో"

ప్రపంచమునే పూర్తిగా పరిత్యజించినవారు స్వరము తాళము అంటే లెక్కచేస్తారూ? కొన్ని కొన్నిమార్లు పెద్ద కంఠములతో పాడుతూ కొన్ని మారులు లోలోననే కూనిరాగములు తీస్తూ నడుస్తూ వున్నారు. వాళ్లు తమ రాగములో మగ్నులయి వున్నారు. ఇంతలో సిపాయిలు వారి చేతులకు అర దండములు తగిలించి దర్బారునకు తీసుకవెళ్లారు.

ఈసమయమునకు ఆగ్రా సింహాసనమును అక్బరు అలంకరించి యున్నాడు; అతని ప్రసిద్ధ గాయక శిఖామణి గవాయ్ తాన్ సేన్ అక్బరు చక్రవర్తి స్నేహమువల్ల ఒక అధికారము పొంది "నాతో సరి సమానముగా పాడలేని వారెవ్వరున్నా ఆగ్రా నగరపు ఆవరణలో పాడుటకు ప్రయత్నించరాదు. ఈ ప్రకటనమునకు విరుద్ధముగ ఆగ్రానగరమం దెవ్వరేని పాడుచెడల వారి ప్రాణములు గైకొనబడును" అని ప్రకటించెను. కాని వనాలలో సంచరించే సాధువులకు యీ ప్రకటన వృత్తాంతం యెలా తెలుస్తుంది? కాని ప్రకటన తెలిసికొనకుండడము కూడా ఒక అపరాధమే. నేరస్థులందరును కోర్టులో హాజరు చేయబడ్డారు. తాన్ సేన్ న్యాయస్థానములో గానకళ సంబంధమైన కొన్ని ప్రశ్నలను వేశాడు. సాధువులు జవాబు యివ్వలేక ముఖాలు తేల వేశారు. అక్బరు పాదుషా పెదవి విరిచాడు. సాధువులంతా తాన్ సేన్ దయకు వదలి వేయబడ్డారు.

దయాభావము నిష్ఫలమైనది. అది నిలువలేక పోయినది. మృత్యుదండనకు ఆజ్ఞ యియ్యబడినది. ఆ సాధుసంఘములో పదియేండ్ల కుర్రవాడు ఉంటే అతనిని వదలివేశారు. కుర్రవాడు, అపైన ఏమీ దోషము లేదు, ఒకవేళ దోషముండినా అది క్షమించదగినది.

౨

ఆ కుర్రవాడు ఆగ్రా రాజమార్గాలబడి యేడుస్తూ తలబాదుకొంటూ పోతూ అడవిని చేరుకున్నాడు. అడవిలోని తన చిన్నకుటీరములో అలసినదేహమును జేరవేసి వెక్కివెక్కి యేడువ మొదలుపెట్టాడు, 'బాబూ! మీరెక్కడ ఉన్నారు? ఇంక నన్నెవరు ప్రేమతో చూస్తారు? ఇంక ఎవరు నాకు భక్తమార్గమును చూపుతారు? ఆగ్రాలో ప్రజలు మిమ్మల్ని ప్రశంసిస్తూ వున్నారు. వాళ్లు నాకు అన్యాయంచేశారు. నన్ను నాతండ్రినుండి వేరుచేశారు. ఇంక నేనెలా బ్రతకడం?" అంటూ యేడువ దొడగాడు.

ఇదేవిచారములో మునిగిపోయిన బాలుడు ఒకటే రోదన. ఇంతలో కాషాయము ధరించి చేతిలో జపమాల త్రిప్పుతూయున్న శంకరానందస్వామి వచ్చి కుటీరములో నిలువబడ్డాడు. "నాయనా విజయా, ఏడవకు, శాంతం వహించు" అన్నాడు.

విజయుడు స్వామినిచూచి వెంటనేలేచి ఆయన కాళ్లను చుట్టుకున్నాడు. విచారంలో బడియున్న విజయుడు యేమీ మాటాడలేక అశ్రువులను మాత్రం ధారాపాతంగా వర్షిస్తూ యున్నాడు. చివరకు వెక్కివెక్కి యేడుస్తూ స్వామిని చూస్తూ "నాకీ ప్రపంచంలో ఆధారంలేదు" అన్నాడు.

"శాంతించు శాంతించు" అన్నాడు శంకరానందస్వామి.

"స్వామీ, తాన్‌సేన్ నన్ను అధోగతి పాలు చేశాడు."

"శాంతం వహించు శాంతం వహించు" అన్నాడు శంకరానందస్వామి.

"స్వామీ, శాంతి వహిస్తాను కాని ప్రతిహింస చేయాలన్న కసి నాకు యెక్కువగావుంది. అతన్ని తృణీకరించాలన్న కోరిక యెక్కువగావుంది."

శాంతించమని శంకరానందస్వామి విజయునకు మళ్లీ బోధచేశాడు.

విజయుడు అశ్రుపరిప్లుతనేత్రాలను ఆకాశంవైపు త్రిప్పి కొంతసేపుచూచి ఆతరవాత స్వామినిచూస్తూ కొన్ని కన్నీటిబిందువులను రాల్చెను.

శంకరానందస్వామి విజయుని దగ్గరకు తీసుకుని "నాయనా, నీతండ్రిని చంపించిన వానిమీద కసి తీర్చుకొనుటకు తగిన అస్త్రమును నీకుయిస్తాను" అన్నాడు.

విజయుడు ఉలికిపడుతూ "ఆ అస్త్రమేమిటి" అని అడిగాడు.

"ఆ అస్త్రంకోసం పది పదకొండు ఏండ్లు తపస్సు చెయ్యాలి."

"నేను ఆపదియేండ్ల తరవాత ప్రతిహింస చేసి కసితీర్చుకొనగలుగుదు నన్నమాట. కాని యింతటి దీర్ఘకాలమే! అయినా సరే, భరించడానికి వీలులేని కష్టాలు వచ్చినాసరే, దివారాత్రములు ఒకేరీతి కష్టపడవలసి వచ్చినాసరే నేను సిద్ధం. నాకు ఆవిధానం తెలియజేయండి. కాని పదియేండ్లు ప్రయత్నిస్తే ఫలిస్తుందికదా?"

"ఆ, ఫలిస్తుంది."

"స్వామిజీ, మీరు చేసే ఉపకారమును ప్రాణమున్నంతవరకును మరువను."

౩

విజయుని జీవితములో మరి పదకొండు యేండ్లు గడిచినవి. ఈకాలంలో కొన్ని పట్టణములు పాడుబడినవి. కొన్ని అడవులు అంతరించి గ్రామాలయినవి. వృద్ధులు మరణించారు, బాలురు యువకులయారు.

విజయుడు యువకుడయాడు. అతని స్వరములో ..విన్నవారిని ముగ్ధులనుచేసే-మహత్తరశక్తి ఉంది. కంఠము యెత్తేసరికి ఆశ్చర్యమయ మోహనగానము వెలువడుతూ ఉంది. అరణ్యప్రాంతముల పాడుతూవుంటే పశుపక్షిగణములు ముగ్ధమయ్యేవి. వినేవాళ్లంతా స్తబ్ధులై అలా నిలుచబడి పోవడమె.

ఒకనాడు శంకరానందస్వామి నవ్వుతూ "నాయనా విజయా, నావద్ద యెంతవరకు వి ఉన్నదో అంతా పూర్తిగా నీకు నేర్పివేశాను. విప్పుడు పూర్ణగంధర్వుడవయావు. ఇంక నావద్ద నుండి నీవు నేర్చుకొనవలసినదేమీ లేదు." అన్నాడు.

విజయుడు చేతులుజోడించి నిలువబడ్డాడు. కృతజ్ఞతా సూచకములగు అశ్రువులు కనులనుండి వెలువడుతున్నాయి. గురుచరణములవద్ద శిరమునుంచి "స్వామీ, జన్మాంతమువరకును మీరు చేసిన ఉపకారమును నేను మరువలేను" అన్నాడు.

శంకరానందస్వామి తల ఊపుతూ "యింతే కాదు, నాకు 'యింకనేదన్నా' కట్నం ఉండాలి" అన్నాడు.

"స్వామీ! శెలవియ్యండి!"

"ప్రతిజ్ఞ చెయ్యి"

విజయుడు యెటువంటి సంకోచమును లేకుండా ప్రతిజ్ఞచేశాడు......

అప్పుడు శంకరానందస్వామి విజయునిచూస్తూ "విజయా, ఈ రాగవిద్యా సహాయమున నీవుయెవ్వరికిని ప్రాణహాని కలిగించరాదు" అన్నాడు.

విజయుడిరక్తం ఒక్కసారుగా వేడియెక్కిపోయింది. కాళ్లు గజగజ వణకదొడగాయి. పదకొండు యేండ్ల పరిశ్రమ అంతా ఒక్కసారుగా గంగా ప్రవేశమయింది. ప్రతిహింస చేయడానికి సాధన చేతికివచ్చింది కాని ప్రతినరూపంగా గురువు దానిని పనికిరాని దానిగా చేసివేశాడు.

౪

ఒక సుందర నవయువకుడు ఆనాడు ఆగ్రా బజారులో పాడుకొంటూ వెళ్తున్నాడు. రస్తాను వెళ్తున్నవాళ్లు, దుకాణదారులు యితనినిచూచి ఆర్యా, యితని తలమీద మృత్యువు నటన చేస్తున్నది గదా అని విచారింప దొడగారు.

నగరమందలి ఆచారము ప్రకటనవిషయమై యువకుడికి చెప్పడానికి కొందరు దుకాణదారులు, కొట్టులను వదలి దగ్గరకువచ్చారు. కాని పాడుతూ

యున్న యువకుని సమీపించుసరికి వాళ్లకుకూడా ఆమధుర సంగీతమువల్ల ముగ్ధావస్థ సంప్రాప్తించి తమ్ముతామే మరచిపోయి, అతనికి చెప్పడానికి యెవరును పూనుకొనలేదు. ఈవృత్తాంతము నగర మంతా దావానలంలా వ్యాపించిపోయినది. సిపాయీలు అరదండములు సిద్ధముచేసుకుని యువసాధువుని పట్టుకోవడానికి అతని వైపునకు వచ్చారు కాని అతని యెదుట పడేసరికి వాళ్లు యేమీ చేయలేక పోయారు. యువకుని నోటినుండి మంత్రశక్తిగల అమృతప్రాయమగు ముగ్ధులను చేయగల మధుర సంగీతము వెలువడుతూవుంది. అందువల్ల సిపాయిలు వాళ్ళపని వాళ్ళు చేయకుండా మధురగీతాలనువింటూ అతనివెనుకనే వెళ్తూయున్నారు. సాధువు సంగీతామృతముతో మత్తిల్లియున్నాడు. వింటున్న వాళ్లంతా మత్తెక్కియున్నారు. యువసాధువు పాడుతూ పాడుతూ మెల్ల మెల్లగా ముందుకు అడుగులు వేస్తూ యున్నకొలదీ జనసమూహం యెక్కువ అవుతూ వుంది.

ముగ్ధజనసముద్రం ముందుకు నడుస్తూవుంది; కాని యింతమంది యెక్కడకు వెళ్తున్నారో సంకేతస్థల మేదో యెవ్వరికీ తెలియదు. కాని యెప్పుడైతే సంగీతము ఆగిపోయినదో అప్పుడే మంత్రము యొక్క పట్టు తప్పిపోయినది. యువకునితో తామంతా తాన్‌సేన్ భవనముయెదుట నిలువబడినట్లు గ్రహించారు. వాళ్ళంతా దుఃఖంతో పశ్చాత్తాపంతో చేతులు నులుపుకొంటూ 'సాధువు అజ్ఞానంవల్ల మృత్యు ద్వారంవద్దనే వచ్చి నిలువబడ్డాడే!' అని విచారించారు.

తాన్‌సేన్ మహలునుండి బయటకువచ్చాడు. ఆగ్రా పురవాసులంతా పెద్దసముద్రంలా వచ్చి యుండడంచూచి ఆశ్చర్యపడి మళ్లీ సముదాయించుకొని యువకునితో "నీతలమీద నేడు మృత్యువు స్వారి చేస్తున్న దన్నమాట!" అన్నాడు.

"మీతో గానవిద్యా విషయమున చర్చ చేయా లన్న అభిలాషవుంది" అన్నాడు యువసాధువు.

తాన్‌సేన్ వికటాట్టహాసముచేస్తూ "సరే, నీ కోరిక నెరవేరుస్తా" అన్నాడు.

ఆసమయమున సిపాయిలు అరదండముల విషయం జ్ఞాపకానికి తెచ్చుకున్నారు. హడావుడితో ముందుకువచ్చి నవయువకుడి హస్తాలకు అరదండాలు తగిలించారు. వాళ్లకు యింతవరకు ఉండిన భక్తి భావము తునియలైపోయినది. ప్రజలు యిటూ ఆటూ భయంతో పరుగెత్త మొదలుబెట్టారు. సిపాయీలు ప్రజలను తరుముతూవుంటే, ప్రజలు చిందర వందరగా పరుగులిడుతూవుంటే బంధింపబడిన నవయువసాధువును సిపాయిలు దర్బారులోనికి తీసుకువెళ్లారు. "రేపటిఉదయం నగరమునకు అవతల నున్న అడవి నానియున్న మైదానంలో మీయిద్దరకు గానయుద్ధం అవుతుంది. నీవు ఓడిపోయినయెడల నీప్రాణములు తాన్‌సెన్ చేతులలో ఉంటవి. అలాకాక నీవే అతన్నివోడిస్తే అతని ప్రాణములు నీచేతులలో వుంటవి." అని దర్బారు హుకుమ్ అయింది.

నవయువసాధువు పందెమునకు అంగీకరించాడు. మర్నాడు ఉదయమువరకు సాధువు కోట్ల అధీనములో వుండాలనికూడా నిర్ణయింపబడింది.

నవయువసాధువు విజయుడని పాఠకులకు వేరుగా చెప్పనవసరము లేదు.

౫

సూర్యునికిరణములు ఆగ్రామీద పడేసరికల్లా ప్రజలంతా పురబాహ్యమున అడవి నానియున్న మైదానం వైపునకు పరుగెత్త మొదలుబెట్టారు. సాధువుయొక్క సంగీత ప్రాశస్త్యమును గురించిన వార్త దూరదూర ప్రదేశములకు ప్రాకిపోవుటవల్ల ప్రజలు వేలకొలదిగా మైదానమువద్దగుమిగూడారు.

పదిగంటలయింది. ప్రేక్షకులదృష్టి వేదికవైపునకు పోయింది. వేదికమీద అమర్చబడిన సింహాసనంమీద అక్బరు చక్రవర్తి కూచున్నాడు. ప్రక్కగా యిరువంకలను సమానమైన ఉన్నతాసనములమీద తాన్‌సేన్‌ను, యువసాధువు విజయుడును కూచున్నారు.

అక్బరు గంటమ్రోయించాడు. తాన్‌సేన్ సంగీతవిద్యా సంబంధమగు కొన్నిప్రశ్నలను విజయునకు వేశాడు. విజయుడు ఉచితసమాధానములను యిచ్చాడు. ప్రజలు సంతోషంతో చప్పట్లు కొట్టారు. జయఘోషలు చెలరేగినయి.

విజయసాధువు సితారు తీసుకుని మ్రోయించ మొదలుపెట్టేసరికి జనకోలాహలమంతా నిశ్శబ్దంలో మునిగిపోయింది. విజయసాధువు యొక్క వ్రేళ్ళు సితారమీద దాడుతీస్తూ వున్నవి. అతడు

తులమీద రాగవిద్య ధారాపాతంగా ప్రవహిస్తూ వుంది. కొన్నిలేళ్లు ఛెంగుఛెంగున గంతులు వేస్తూ విజయసాధువు ప్రక్కనవచ్చి కూచుండిపోయినవి. విజయసాధువు సితారను—మ్రోయిస్తున్నాడు—మ్రోయిస్తున్నాడు—మ్రోయిస్తున్నాడు.


లేళ్లు సంగీతంతో మత్తిల్లినయి. విజయసాధువు సితారను ఒకప్రక్కనబెట్టి తన మెడనున్న పుష్పహారములను లేళ్ళమెడలను వేశాడు. పూలదండ్లవల్ల లేళ్ళు తెలివిగొని ఛెంగునగెంతి అక్కడనుంచి వెళ్లిపోయి అడవి పొదలమాటున అదృశ్యమయినవి. అప్పుడు విజయుడు "తాన్‌సేన్, లేళ్ళమెడను న్న ఆపుష్పహారములను మళ్ళీరప్పించు, అప్పుడు తమరియొక్క సంగీతవిద్యా శ్రేష్టత్వము నాకు అర్థమౌతుంది." అన్నాడు.

తాన్‌సేన్ సితార మ్రోయించ మొదలుబెట్టాడు. అంతమంచి సితార—అంతమంచి మ్రోత—అంత మాధుర్యం—అతను యిదివరలో యెన్నడును తనజన్మంలో ప్రదర్శించియుండలేదు.

వ్రేళ్ళు నొప్పెత్తినవి. ప్రజలు నేడు తాన్‌సేనును మెచ్చుకొనలేదు. తాన్‌సేన్ ముఖానికి యెదుట నృత్యువు అడుగులువేయ మొదలుబెట్టింది. దేహం చెమ్మటమయమయింది. సిగ్గుతో ముఖం వంచుకుపోతూవుంది. చివరకు తాన్‌సేన్ 'ఉడిపోయి'—"అలేళ్లు అకస్మాత్తుగా వచ్చాయిగాని అది రాగప్రభావం యెంతమాత్రమును కాదు. ధైర్యం వుంటే వాటిని మళ్ళీరప్పించు" అన్నాడు.

విజయసాధువు చిరునవ్వునవ్వుతూ మెల్లగా "సరే, బాగు, అలానే" అన్నాడు. తరవాత విజయుడు సితార మళ్ళీ పట్టుకున్నాడు. మళ్ళీ సంగీతలహరి వాయుమండలిలో వ్యాపించ మొదలుబెట్టింది. మళ్ళీ వినేవారు సంగీతసాగర తరంగములలో మునిగిపోయారు. తిరిగి మళ్లీ లేళ్లు—అవే లేళ్లు—

## పెండ్లిండ్ల అవకతవకలు



ఈ దాంపత్యమే ధర్మసమ్మతమైతే,—

వరలో రాగమాలలచే ఆకర్షింపబడి పుష్ప మాలలచే స్పృహను వచ్చినట్లే—విజయసాధువు చెంతకువచ్చి కూర్చున్నవి. విజయసాధువు లేళ్లకంఠములనున్న పుష్పమాలలను తీశాడు, లేళ్లు చెంగున దూకి మాయమైనవి.

తాన్‌సేన్ అంటే అక్బరునకు అగాధప్రేమ. ఎప్పుడైతే తాన్‌సేన్‌కు మృత్యువు సమీపించినదో అప్పుడు అక్బరుకంఠము దుఃఖంతో పూడుకపోయినది. కాని ప్రతిజ్ఞ యిదివరకే అయిపోయినది. ఆయన వివశుడౌతూ లేచి నిలువబడి సంక్షోభంతో నిర్ణయమును యిలా ప్రకటించాడు:—

"విజయ సాధువునకు విజయము
తాన్‌సేనునకు పరాజయము"

తాన్‌సేను కంపిస్తూ ముందుకు అడుగులు వేశాడు ఏకారణముమీద ఆధారంచేసుకుని నిర్భయముతో యెందరినో అవస్థలపాలుచేసి ప్రాణములు తీశాడో ఆదే కారణము తనమీద ప్రయోగింపబడనున్న యీ సమయమున ఆదే తాన్‌సేన్ దయ చూపవలెనని ప్రార్థన చేయ ప్రారంభించాడు.

విజయసాధువు "ప్రాణములను తీయుట నాకెంతమాత్రమును యిష్టములేదు. 'ఆగ్రానగరంలో నాతో సమానంగా పాడలేనివారికి ప్రాణదండన అనే యీ కఠోరనియమమును తీసి పారవెయ్యండి' అన్నాడు.

అక్బరు ధైర్యంతెచ్చుకొని ఉత్సాహంతో "ఈ క్షణం నుండియూ ఆనియమము రద్దుచేయబడినది" అని ప్రకటించాడు. ఆతరవాత దీనవదనముతో విజయసాధువు వైపుచూస్తూ "యీఉపకారము జీవితాంతమువరకును మరువను" అన్నాడు.

విజయసాధువు "పదకొండు యేండ్లనాడు నీవు నాకు ప్రాణదానము నిచ్చావు, యిది దానికి బదులు" అంటూ తాన్‌సేన్‌ను వదలివేశాడు.

## పెండ్లిండ్ల అవకతవకలు



ఇది మాత్రం యెందుకు కాదు?